# ప్రాంగణ నియామకాల్లో 33మంది ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ నరసింహారెడ్డి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ప్రాంగణ నియామకాల్లో ఎంఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థులు 33మంది ఎంపికయ్యారు. వేర్వేరు ఫార్మా కంపెనీల్లో వీరు ఒక్కొక్కరు రూ.2.8లక్షల వార్షిక వేతనంతో కూడిన ఇంటర్న్‌షిప్‌తో కూడిన ఉద్యోగాలు సాధించారు. వేతనంతోపాటు బీమా, గ్రాట్యుటీ, ఇతర ప్రోత్సాహకాలు కూడా అందుతాయని అధికారులు తెలిపారు. సాయిలైఫ్ సైన్సెస్‌లో 6, అరాగెన్ లైఫ్ సైన్సెస్‌లో 7, యూజీయా ఫార్మాలో 5, ఆర్బిక్యులర్ ఫార్మాలో 15మంది ఉద్యోగాలు పొందారు. విద్యార్థులను మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి, రసాయన విభాగాధిపతి డాక్టర్ బి.సత్యనారాయణ అభినందించారు.

# సాంకేతిక ఉత్సవాలకు వేళాయె

- నేడు, రేపు జేఎన్‌టీయూలో టెక్నికల్ ఫెస్ట్‌లు



హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, పరిశ్రమలతో మెరుగైన సంబంధాలను ఏర్పరచడమే లక్ష్యంగా జేఎన్‌టీయూ సాంకేతిక ఉత్సవాలను నిర్వహిస్తోంది. క్యాంపస్‌లోని వివిధ ఇంజనీరింగ్ విభాగాల్లో బుధ, గురువారాల్లో రెండ్రోజుల పాటు ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీ నర్సింహారెడ్డి తెలిపారు. విద్యార్థులు రూపొందించిన కొత్త ఆవిష్కరణలు, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు కనుగొన్న పరిష్కారాలను, పేపర్ ప్రజెంటేషన్లు, ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శిస్తారని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

**విభాగాల వారీగా ఫెస్ట్‌ల పేర్లు**

| ఇంజనీరింగ్ విభాగం | ఉత్సవం |
|---|---|
| కంప్యూటర్ సైన్స్ | క్వెస్ట్ |
| ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ | స్పిరిట్ |
| ఎలక్ట్రానిక్స్ | స్ఫూర్తి |
| మెకానికల్ | కౌసైపాన్స్ |
| మెటలర్జికల్ | స్థాపత్య |
| కెమికల్ | జీనో |
| ఎలక్ట్రికల్ | ప్రజ్ఞా |
| బయో టెక్నాలజీ | అవిన్య |
| బయో ఇన్ఫర్మెటిక్స్ | ప్రతిజ్ఞ |

# 13 మంది కెమిస్ట్రీ విద్యార్థుల ఎంపిక

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్‌లోని ఎమ్మెస్సీ కెమిస్ట్రీ విద్యార్థులు ప్రముఖ ఔషధ సంస్థలో ఉద్యోగ అవకాశాలు పొందారు. వార్షికంగా 2.8 లక్షల వేతనంతో పాటు బీమా, గ్రాడ్యూటీ, ఇతర అలవెన్సులతో కూడిన ట్రైనీ ప్రోగ్రాంలో ఎంపికయ్యారు. తెలంగాణ లైఫ్ సెన్సెస్ స్కిల్లింగ్ ప్రోగ్రాంలో భాగంగా మొత్తం 13 మంది విద్యార్థులు సాయి లైఫ్ సైన్సెస్, అరాగెన్ లైఫ్‌సైన్సెస్ వంటి తదితర సంస్థలలో వేతనంతో కూడిన ఇంటర్న్‌షిప్‌తో పాటు సంవత్సరానికి సగటు వేతనం 2.8 లక్షలుగా ఉద్యోగం పొందారు. విద్యార్థులు ఉద్యోగాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కెమిస్ట్రీ విభాగాధిపతి డా. బి. సత్యనారాయణను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.వీ. నరసింహా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. పద్మావతి అభినందనలు తెలిపారు.



ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రొఫెసర్లు తదితరులు

# JNTU-H gives one-time chance for scholars to submit PhD thesis

HANS NEWS SERVICE
HYDERABAD

JAWAHARLAL Nehru Technological University (JNTU) - Hyderabad on Tuesday announced that a one-time chance for submitting PhD thesis is been provided for the research scholars.

According to officials, research scholars who completed 10 years from their date of registration can avail the opportunity and apply for an extension with a supervisor and co-supervisor, if any, with recommendations on or before May 15. However, the university made it clear that the time period given as an extension would be based on the research work's progress.

# నేటి నుంచి నిజ నిర్ధారణ తనిఖీలు

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ గుర్తింపు పొందిన కళాశాలల్లో బుధవారం నుంచి నిజ నిర్ధారణ తనిఖీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రైవేటు కళాశాలల గుర్తింపు పునరుద్ధరణ, ఆయా కళాశాలల్లో సదుపాయాలు, ఫ్యాకల్టీ నిష్పత్తి, వారి అర్హతలు, విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన తదితర అంశాలను ఏటా జేఎన్‌టీయూ అధికారులు తనిఖీ చేస్తారు. ఇప్పటికే వర్సిటీకి అన్ని కళాశాల యాజమాన్యాలు తమ పూర్తిస్థాయి సమాచారాన్ని అందించారు. దాని ఆధారంగా కమిటీ సభ్యులు పరిశీలించి నిజ నిర్ధారణ చేస్తారు. కమిటీ సభ్యులిచ్చే నివేదిక ఆధారంగానే కళాశాలలకు గుర్తింపు పునరుద్ధరణ జరుగుతుంది. ఈ తనిఖీలు వచ్చేనెల 3వ తేదీ లోగా పూర్తిచేయాల్సి ఉంది.

# పీహెచ్‌డీ స్కాలర్స్‌కు వన్‌టైం ఛాన్స్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: నిర్దేశిత గడువులోగా పీహెచ్‌డీ పూర్తి చేయలేకపోయిన అభ్యర్థులకు వన్‌టైం ఛాన్స్ అవకాశం కల్పిస్తున్నట్లు జేఎన్‌టీయూ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పీహెచ్‌డీలో చేరిన తేదీ నుంచి పదేళ్లలోపు వారికి మాత్రమే ఈ అవకాశం వర్తిస్తుందన్నారు. అర్హులైన వారు మే 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# Colleges hire stopgap faculty for JNTU audit

## 'Temp Hires Paid ₹10K/Month For Only 2-3 Months'

Nirupa.Vatyam
@timesofindia.com

**FFC INSPECTION SCHEDULED TODAY**

- More than 70% of colleges involved in hiring spree
- 40-50% of faculty hired temporarily to meet inspection demands
- Some colleges using 'fake faculty' to minimize financial strain
- Sole job of these new hires is to mark attendance during inspections



- Colleges blame JNTUH for requiring faculty to meet sanctioned strength
- Strength should be fixed as per enrolments, they say

**Hyderabad:** Ahead of the Fact-Finding Committee (FFC) inspection by the Jawaharlal Nehru Technological University, Hyderabad (JNTUH), colleges are lining up to hire 'temporary faculty' to meet requirements. These faculty members are being hired solely to present them to the FFC so that the colleges can secure affiliation for the next academic year. They will be dismissed soon after the inspection.

"More than 70% of colleges are on a hiring spree now as they need to meet faculty requirements during the FFC inspections. They are hiring these candidates by paying about ₹10,000 for a month for two to three months," said Telangana Schools Technical College Employees Association (TSTCEA) president A Santosh Kumar. He mentioned that many even use 'fake' faculty, whose only job is marking attendance in the morning and evening.

According to details available online with the academic audit cell of JNTUH, 114,880 faculty members have been registered in the state. However, faculty at these colleges alleged that not even 50% of the said number are currently working in engineering colleges. "About 40% to 50% of them are being hired just for inspection. A majority of them are from the computer science department," said D Srinivas Varma, a faculty member working in an engineering college, adding that some colleges have already received an email saying that their college will be inspected on April 16.

The managements, meanwhile, stated that faculty deficiency will be hardly around 20% to 25% in colleges, but not 50% as claimed by the faculty.

"The problem is that JNTUH asks us to show faculty as per sanctioned strength, but not according to the number of seats filled. This is the reason why there will be a deficiency. To cover this, many go for stopgap arrangements," said Telangana Technical Colleges Managements Association consortium president G Nagaiah. He also acknowledged that some colleges were using fake faculty to reduce financial burden.

### Colleges for 48-hr notice before audit

**Hyderabad:** With Fact-Finding Committee (FFC) inspections set to begin on April 16, college managements asked officials to give them at least 48-hour notice before the inspection team visits their campus. They said at least two-day prior notice is needed to clear other commitments of the chairman, principal, and others to ensure they are available on the campus on the day of inspection. Colleges are said to be receiving email intimation about these inspections. TNN

# జేఎన్టీయూహెచ్‌లో ప్లేస్మెంట్ డ్రైవ్.. 13 మందికి ఉద్యోగాలు



జేఎన్టీహెచ్ వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్ లో యూనివర్సిటీ కళాశాల కెమిస్ట్రీ విభాగానికి చెందిన 13 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయి. మంగళవారం ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ జీ.వీ. నరసింహ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, కెమిస్ట్రీ విభాగం అధిపతి సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 15